# గునాసారి గున్నమ్మా

ఈ జానపద పాట విశాఖపట్నం జిల్లాలో పాడుకుంటారు అని మా చిన్నమ్మ గారి అబ్బాయి మోహన్ కుమార్ నాకు అందజేసాడు. అందుకు ధన్యవాదాలు.

ఒడినిండ వస్పేన్కో గునాసారి గున్నమ్మా !!
ఒడినిండ వస్పేన్కో గునాసారి గున్నమ్మా !!

పొద్దున్న నువ్వు లెగిసి పొలానికెళ్ళే
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

ఎండెక్కె సూరీడు కొండెక్కి శూసె
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

గంపకిందా కోడి కయ్యిమని లేచె
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

గొప్పు తవ్వేకాడ కొప్పెందుకోలె
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మద్దేన్నం యాలపుడు మరి దప్పికేత్తే
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

సల్ది గంజి కాత తాగి మరి ఉండు
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

తోటలోన ఆకెండిపోయె
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

తోడండ్రి నీరంత బావుల్లోంచి
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

కుప్పొ ఊర్పుల కాడ కూకున్నవేమే
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

ఎండీన సేలోకి పయనామై ఎల్లీ
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

కొయ్యండి కోతలు కొడవళ్ళతోటి
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కుప్పించి కొలవండి కుంచాలతోటీ
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

ఎత్తండి బళ్ళాకి ఎగుడు దిగుడులేక
గునాసారి గున్నమ్మా ఓ గునాసారి గున్నమ్మా !!

Keywords: jAnapada pATa, gunAsAri gunnamma jAnapada pATalu, viSAkhapaTnam jillA jAnapada sAhityam



PDF created with pdfFactory trial version www.pdffactory.com